జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 11 మే 2026 పేజీలు : 14



2 లో..

మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో కలపాలి

# ముక్తాపూర్ మార్కెట్‌లో రైతుల ఆందోళన జ్వాలలు..!

హమాలీల కొరతతో రైతుల ఆగమాగం..!

బి గ్రేడ్ కోతలు.. 41.800 గ్రాముల తూకం..

రైతులపై మోపుతున్న భారం..!

ధాన్యం రాశుల మధ్య రైతుల రోదనలు

2





# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందిస్తాం

ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**కోదాడ టౌన్, మే 10 (ప్రజా జ్యోతి):**

పేద ప్రజలకు అండగా నిలుస్తూ సంక్షేమ పాలనను గ్రామాల దాకా తీసుకెళ్లడమే లక్ష్యమని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ అండ్ చెక్కుల పంపిణీ చేసి అనంతరం మాట్లాడారు. ప్రజలకు అత్యవసర సమయంలో ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని 269 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 89,89,500 విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఘనంగా పంపిణీ చేశారు. ప్రజల కష్టాల్లో ప్రభుత్వం తోడుంటుంది. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల లబ్ధి చేరేలా నిరంతరం కృషి చేస్తున్నాం. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే మా ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు. అనారోగ్యం, ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటనిస్తుందని ఎమ్మెల్యే...మిగతా 2లో

2



బిజెపి బహిరంగ సభకు తరలిన నాయకులు

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**నూతనకల్.. ఏప్రిల్ 10 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన (2005- 2006) బ్యాచ్) విద్యార్థిని విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను, అనుభవాలను ఒకరికి ఒకరు పంచుకొని ఆనందంగా గడిపారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. 20 సంవత్సరాల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకొని తమ జ్ఞాపకాలను నెమర వేసుకొని అమితానందాన్ని పొందినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో కలపాలి

**మర్రిగూడ, మే 10(ప్రజాజ్యోతి ):**

మర్రిగూడ మండల కేంద్రంలో చౌరస్తా వద్ద మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ బిచ్చు నాయక్, మారగొని సుధీర్ కుమార్ వట్టిపల్లి గ్రామపంచాయతీ మాజీ ఉప సర్పంచ్ రామావత్ ధర్మనాయక్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. వివిధ గ్రామాల ప్రజలు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, యువకులు, వివిధ రాజకీయ సామాజిక సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం మర్రిగూడ మండలం నల్గొండ జిల్లాలో ఉన్నప్పటికీ జిల్లా కేంద్రానికి ప్రజలు వెళ్లాలంటే చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, రెవెన్యూ కార్యాలయాలు, ప్రభుత్వ శాఖల కార్యాలయాలు ఇతర పరిపాలనా అవసరాల కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రంగారెడ్డి జిల్లా మాత్రం మర్రిగూడ మండలానికి భౌగోళికంగా చాలా దగ్గరగా ఉందని, ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం సహా అనేక ప్రభుత్వ కార్యాలయాలు మర్రిగూడ ప్రజలకు సౌకర్య వంతంగా ఉంటుందని అన్నారు. దీంతో ప్రజలకు పరిపాలనా సేవలు త్వరగా అందే అవకాశం ఉంటుందని, ప్రభుత్వ పనులు వేగంగా పూర్తవుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేస్తే అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న రంగారెడ్డి జిల్లా ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లాలలో ఒకటిగా నిలిచిందని, అక్కడికి పెద్ద ఎత్తున పారిశ్రామిక సంస్థలు, ఫ్యాక్టరీలు, ఐటీ కంపెనీలు, రియల్ ఎస్టేట్ పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. మర్రిగూడ మండలం కూడా రంగారెడ్డి జిల్లాలో కలిస్తే ఇక్కడి భూముల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని, రైతులు భూమి యజమానులకు ఆర్థికంగా లాభం కలుగుతుందని పేర్కొన్నారు. ఇక పరిశ్రమలు కంపెనీలు స్థాపించబడితే స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు విస్తృతంగా లభిస్తాయని నాయకులు తెలిపారు. ప్రస్తుతం ఉద్యోగాల కోసం హైదరాబాద్ ఇతర నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, కానీ రంగారెడ్డి జిల్లాలో విలీనం జరిగితే స్థానికంగానే పరిశ్రమలు ఏర్పడి వేలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని అన్నారు. పరిశ్రమలతో పాటు చిన్న వ్యాపారాలు, ట్రాన్స్‌పోర్ట్, హోటల్ రంగం, నిర్మాణ రంగం కూడా అభివృద్ధి చెంది ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. అదనంగా రోడ్లు, విద్యుత్, తాగునీరు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కూడా వేగవంతం అవుతుందని తెలిపారు. మర్రిగూడ మండల ప్రజల భవిష్యత్ అభివృద్ధి దృష్ట్యా రంగారెడ్డి జిల్లాలో విలీనం చేయడం అత్యవసరమని నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే అంశంపై త్వరలోనే ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సామాజిక సంఘాల ప్రతినిధులు, మేధావులు, యువ నాయకులతో కలిసి భారీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ సమావేశంలో మర్రిగూడ మండల భవిష్యత్ అభివృద్ధి, ప్రజల సమస్యలు ప్రభుత్వంపై తీసుకోవాల్సిన కార్యాచరణపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు "మర్రిగూడను రంగారెడ్డిలో కలపాలి", "మా మండలానికి అభివృద్ధి కావాలి", "యువతకు ఉద్యోగాలు ఇవ్వాలి" అంటూ నినాదాలు చేస్తూ ప్రభుత్వానికి తమ డిమాండ్‌ను బలంగా వినిపించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మర్రిగూడ మండలాన్ని రంగారెడ్డి జిల్లాలో విలీనం చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట తండా మాజీ సర్పంచ్ సక్కుబాయి బిచ్చు నాయక్, ధర్మానాయక్, సరిత నరేష్, మారగొని సుధీర్, లక్ష్మణ్ నాయక్, విజయ్ కాంత్ పాల్గొన్నారు.



# ముక్తాపూర్ మార్కెట్‌లో రైతుల ఆందోళన జ్వాలలు..!

## హమాలీల కొరతతో రైతుల ఆగమాగం..!

## బి గ్రేడ్ కోతలు.. 41.800 గ్రాముల తూకం.. రైతులపై మోపుతున్న భారం..!

## ధాన్యం రాశుల మధ్య రైతుల రోదనలు

**భూదాన్ పోచంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి)**

మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతుల ఇబ్బందులు రోజురోజుకు తీవ్రరూపం దాలుస్తున్నాయి. రైతులు తమ కష్టార్జిత పంటను మార్కెట్ యార్డుకు తీసుకొచ్చి నెల రోజులకుపైగా గడుస్తున్నా ఇప్పటికీ ధాన్యం తూకాలు ప్రారంభ దశలో ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. హమాలీల కొరత కారణంగా ధాన్యం బస్తాల ఎత్తిపోతలు, తూకాలు సకాలంలో జరగక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రంలో వందలాది ధాన్యం రాశులు పేరుకుపోయి ఉండటంతో రైతులు రాత్రింబవళు అక్కడే కాపలా కాస్తున్నారు. ఎండలు మండిపోతుండగా కొన్నిసార్లు అకాల వర్షాలు పడే పరిస్థితి ఉండటంతో ధాన్యం తడిసిపోతుందేమోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా భూదాన్ పోచంపల్లి మండలంలోనే ధాన్యానికి "బి గ్రేడ్" పేరుతో కోతలు విధిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే లారీల కొరత కారణంగా అదనపు భారం



కూడా రైతులపై పడుతోందని వారు వాపోతున్నారు. ఒక్కో బస్తాకు అదనంగా రూ.1 వరకు చెల్లించాల్సి వస్తోందని, దీంతో రవాణా ఖర్చులు మరింత పెరిగిపోయాయని చెబుతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు, కూలీల ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ అదనపు భారం మరింత నష్టాన్ని మిగులుస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ధాన్యం తూకాల్లో కూడా అవకతవకలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన తూకాలకంటే తక్కువగా తీసుకుంటూ రైతులను నష్టపరుస్తున్నారని పలువురు రైతులు చెబుతున్నారు. ఒక బస్తాకు 41.800 గ్రాముల తూకం వేస్తూ రైతులపైనే భారం మోపుతున్నారని వారు వాపోతున్నారు. దీంతో రైతులకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో సరిపడా హమాలీలను ఏర్పాటు చేసి ధాన్యం తూకాలు వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరుతున్నారు. అలాగే ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అవకతవకలపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు యాది మల్లారెడ్డి, మునుకుంట్ల బాలరత్నం, నక్కలి రాజిరెడ్డి, జక్కలి అయిలయ్య యాదవ్, బండారు జంగారెడ్డి, కొండల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాల్ రెడ్డి, రాజు రెడ్డి, కొండమడుగు కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బహిరంగ సభకు తరలిన నాయకులు

**మోత్కూరు, మే 10 (ప్రజా జ్యోతి):**

సికింద్రాబాద్ లోని పెరేడ్ గ్రౌండ్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభకు బిజెపి మోత్కూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు ఆదివారం మోత్కూరు మండలం నుండి భారీగా బయలు దేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మోత్కూరు మున్సిపల్ శాఖ అధ్యక్షులు చాడ మంజుల, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ , ఏనుగు జితేందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచం సోమయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శిలు జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ , పట్టణ నాయకులు, సజ్జనం మనోహర్ , ఉపాధ్యక్షులు కందుకూరి ప్రకాష్, తీగల శ్రీధర్ గౌడ్ , ఎడ్ల రాము, గొడుగు చంద్రమౌళి, కవిత, మహిళా మోర్చా అధ్యక్షులు ఏశబోయిన రమణ , యువ మోర్చా నాయకులు బద్దం మహేందర్ రెడ్డి , వంగూరు శ్రీను, దొంతర బోయిన సత్యనారాయణ, బీసు మధు, నల్ల మాసిరెడి , పురుగుల కృష్ణ , బాలనరసయ్య, కొనతం వెంకట రెడ్డి, పయాదయ్య, బిజెపి కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**అర్హులందరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందిస్తాం**

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిజమైన అండగా నిలుస్తున్నాయని చెప్పారు. మండలాల వారీగా చెక్కుల వివరాలు అనంతగిరి -- 40 చెక్కులు, చిలుకూరు -- 40 చెక్కులు, కోదాడ రూరల్ -- 32 చెక్కులు, కోదాడ టౌన్ -- 32 చెక్కులు, మోతే -- 56 చెక్కులు మునగాల -- 42 చెక్కులు, నడిగూడెం -- 27 చెక్కులు, మొత్తంగా 269 మంది లబ్ధిదారులకు రూ. 89.89500 లక్షల రూపాయలను



అందజేశారు చేశారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ బాబు, కోదాడ మండల పార్టీ అధ్యక్షుడు తు వరప్రసాద్ రెడ్డి, మునగాల మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, నడిగూడెం మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరి వెంకటరెడ్డి, పులి సులోచన రావు, గుర్రం నీలిమ గాంధీ, తుమాటి నాగిరెడ్డి , కౌన్సిలర్లు, సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

## పీఎం శ్రీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్

**ఆలేరు మే 10 ప్రజా జ్యోతి**



వేసవి సెలవుల్లో విద్యార్థులు శిక్షణ తీసుకుంటూ బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆకుల వేణుగోపాల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6 నుంచి 9 వ తరగతి చదివే విద్యార్థుల కోసం ఆలేరు మండలంలోని కొలనుపాక జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రత్యేక సమ్మర్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 11 నుంచి 25 వరకు ప్రతిరోజు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్, డ్రాయింగ్ , మ్యూజిక్, డాన్స్, యోగ శిక్షణతో పాటు ఇతర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# శారాజీపేటలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 20 ఏళ్ల తర్వాత ఒకే వేదికపైకి చేరిన స్నేహితులు

**ఆలేరు మే 10 ప్రజా జ్యోతి**

గత కాలపు తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, చదువుకున్న బడిని, నేర్పిన గురువులను గౌరవించుకుంటూ యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానూ) ఆవరణలో 2005-2006 నాజ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. "మళ్ళీ బడికి పోదాం - 2026" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యాకుసుమాల కలయికతో సందడిగా మారింది. ?గురుపూజోత్సవం ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా అప్పటి ఉపాధ్యాయులు పోరెడ్డి రంగయ్య, ఉమాదేవి, ప్రభాకర్ రెడ్డి, కిష్టయ్య, నాగేందర్, జంగయ్య, మరియు సంధ్య రాణి గారు విచ్చేశారు. విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించి, వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. 20 ఏళ్ల తర్వాత కూడా విద్యార్థులందరూ ఐక్యంగా ఒకే చోట చేరడం, పాఠశాల పట్ల గౌరవం కలిగి ఉండటం గర్వకారణమని ఆనందం వ్యక్తం చేశారు.?జ్ఞాపకాల పందిరి సుమారు రెండు దశాబ్దాల క్రితం పాఠశాల విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు, నేడు వివిధ రంగాల్లో స్థిరపడి, మళ్ళీ చిన్ననాటి




స్నేహితులను కలుసుకోవడంతో పాఠశాల ప్రాంగణంలో భావోద్వేగ వాతావరణం నెలకొంది. పాత జ్ఞాపకాలను పంచుకుంటూ, ఒకరి యోగక్షేమాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు.?ఈ కార్యక్రమంలో 2005-2006 బ్యాచ్‌కు చెందిన అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనం

## దుర్వినియోగం అవుతున్న ప్రజాధనం

## పశువులకు, గడ్డివాములకు నిలయంగా మారిన వైనం



**మోత్కూరు, మే 10 (ప్రజా జ్యోతి):**

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో బిఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనం నిధుల లేమితో, అధికారుల అలసత్వంతో, పాలకుల నిర్లక్ష్యంతో అర్ధాంతరంగా నిలిచి పోయింది. దీంతో లక్షలాది రూపాయల ప్రజా ధనం దుర్వినియోగం అవుతుంది. మున్సిపల్ కేంద్రంలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ఒకే దగ్గర ఉంటే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్న ఆలోచనతో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మార్కెట్ భవన నిర్మాణాల సముదాయానికి శ్రీకారం చుట్టింది. అప్పటి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ భవన నిర్మాణం కోసం రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. మే 5, 2022 సంవత్సరంలో భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న నిర్మాణం పూర్తి కాలేదు. ఇప్పటి వరకు కోటి రూపాయలు నిధులు వెచ్చించారు. మరొక కోటి రూపాయలు నిధులు మంజూరు అయితే భవనాల నిర్మాణం పూర్తవుతుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఈ భవనాల నిర్మాణాల బిల్లులను సదరు కాంట్రాక్టర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించడం లేదు. మోత్కూరులో భవన నిర్మాణాల కాంట్రాక్టర్ కు సుమారు కోటి రూపాయల వరకు ప్రభుత్వం నుండి బకాయి నిధులు రావాల్సి ఉంది. వీటిని ముందుగా ప్రభుత్వం చెల్లిస్తే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయి. లేదంటే ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా పరిస్థితులు నెలకొన్నాయి. మోత్కూరు మున్సిపాలిటీ నిబంధనల ప్రకారం మటన్, చికెన్ కూరగాయల షాపులు ఒకే దగ్గర ఉంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న ఆలోచనతో ఈ భవన నిర్మాణ సముదాయాలను ప్రారంభించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ పనులు ముందుకు సాగడం లేదు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ చొరవ తీసుకొని ఈ భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు మంజూరు చేయించి మార్కెట్ సముదాయాన్ని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి : గౌరు శ్రీనివాస్ బిజెపి యాదాద్రి జిల్లా మాజీ అధికార ప్రతినిధి, లిమోత్కూరు . మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్లో ప్రారంభించిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణాల సముదాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయాలి. ప్రజలకు మార్కెట్ అందుబాటులోకి తెస్తే మోత్కూర్ మున్సిపల్ కేంద్రం మరింత అభివృద్ధి చెందుతుంది. ఈ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచి పోవడంతో ఇప్పటి వరకు వాటికి అయిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. ప్రజాధనం దుర్వినియోగం కావడం సమంజసం కాదు. వెంటనే పనులు మొదలు పెట్టాలి.






అర్ధాంతరంగా నిలిచిన భవన నిర్మాణాల పూర్తికి నిధులు మంజూరు చేయాలి : ఎడ్ల నరేష్ విద్యార్థుల రాజకీయ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు . రాష్ట్ర వ్యాప్తంగా అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవన నిర్మాణాల ను పూర్తి చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలి. ఈ భవన నిర్మాణాల కోసం కాంట్రాక్టర్లు ఇప్పటి వరకు ఖర్చుపెట్టిన బిల్లులను తక్షణమే వారికి చెల్లించాలి. భవన నిర్మాణాలు అర్ధాంతరంగా నిలిచి పోవడంతో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల నిర్మాణాలతో మున్సిపాలిటీలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. తక్షణమే మార్కెట్ నిర్మాణాలను పూర్తి చేయాలి.



# కేంద్ర మంత్రి బండి సంజయ్ తక్షణమే రాజీనామా చేయాలి - భీమ్ ఆర్మీ

**నార్కట్ పల్లి, మే 10 ( ప్రజా జ్యోతి):**

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కొడుకు బండి సాయి భగీరద్ 15 ఏళ్ల మైనర్ బాలికకు మద్యం తాగించి, మొహీనాబాద్ ఫామ్ హౌస్ తో పాటు పలు ప్రాంతాల్లో అఘాయిత్యానికి పాల్పడడంఅత్యంత హేయమైన చర్య అన్నారు. ఈ సందర్భంగా భీమారం నల్గొండ జిల్లా అధ్యక్షుడు వడ్డేపల్లి నాగరాజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బాధితురాలు ఎఎ మనస్థాపాతంతో రెండుసార్లు ఆత్మహత్యకు ప్రయత్నించిందంటే ఆ ఔదార్యం ఎంతటి దారుణం అర్థం చేసుకోవచ్చని అన్నారు. మొన్న అర్ధరాత్రి పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆరు గంటలపాటు హైదరాబాద్ లో హై డ్రామా నడిచిన, బాధితురాలి తల్లిదండ్రులు మొత్తుకుంటున్న ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంసిగ్గుచేటు అన్నారు. కేంద్ర మంత్రి కొడుకైతే చట్టానికి చుట్టమా.. బేటి బచావో అని నినాదించే బిజెపి నాయకులు ఇప్పుడు ఎక్కడ దాకున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డీజీపీ సమాధానం చెప్పాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి మంత్రిని కాపాడాలని చూస్తుందా? మీ టేబుల్ దగ్గర పంచాయతీలు దేనికి? చట్టం తన పని తాను చేయకుండా అడ్డుకుంటున్న శక్తులెవరో తెలియాలి అన్నారు. గతంలో మహేంద్ర యూనివర్సిటీలో తోటి విద్యార్థి పై దాడి చేసి నా, యూపీలో కేసు నమోదు చేసిన బుద్ధి మారని ఇలాంటి వ్యక్తులపై కఠిన చర్యలు



తీసుకోవాలన్నారు. కేంద్ర హోంశాఖ లో ఉండి విచారణను ప్రభావితం చేస్తున్న బండి సంజయ్ తక్షణమే పదవి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రధాని మోదీ ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలన్నారు. భార్య పుస్తెలమ్మి ఎన్నికల్లో పోటీ చేశారంటూ బండి సంజయ్ సిగ్గులేకుండా మాట్లాడడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మైనార్టీ ఎస్ కే జానీ, చింత విక్రమ్, సునీల్, ముప్పిడి కుమార్, బోడ రాఖి పాల్గొన్నారు.

# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**విరిగిపడ్డ విద్యుత్ స్తంభం**

**విరిగిపడ్డ వేప చెట్లు**

**ఆలేరు మే 10 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శర్బనాపురం గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం 4:00 సమయంలో ఒక్కసారిగా ఈదురు గాలులు వీయ్యడంతో గ్రామంలో ఉండే ట్రాన్స్ఫారం దగ్గర వేప చెట్టు విరిగి విద్యుత్ వైర్ల మీద పడడంతో పక్కనే ఉన్నటువంటి ఇల్లు మీద వైర్లు తెగి పడడంతో కరెంటు లేకపోవడంతో అందులో ఉన్న వారికి పేను ప్రమాదం తప్పింది . ప్రాణ నష్టం ఏమి జరగలేదు.




అదేవిధంగా ట్రాన్స్ఫారం నుంచి దగ్గర్లో ఉన్న విద్యుత్ స్తంభం విరిగి వైర్లు వేలాడుతున్నాయి. వెంటనే స్థానికులు హెల్పర్ శ్రీకాంత్ కు సమాచారం ఇవ్వడంతో హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని చెట్టు తొలగించి వైర్లు సరిచేసి గ్రామానికి కరెంటు వచ్చే విధంగా చూశారు. గ్రామ సర్పంచ్ మొగుల గాని నర్సింలు ఆధ్వర్యంలో గ్రామంలో యువకులు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి వారికి సహకరించారు.



# వైష్ణవి అపార్ట్‌మెంట్‌లో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు





**కోదాడ టౌన్, మే 10 (ప్రజా జ్యోతి)**

మాతృత్వానికి ప్రతీకగా నిలిచే అమ్మలను గౌరవిస్తూ కోదాడలోని వైష్ణవి అపార్ట్‌మెంట్‌లో మాతృ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఖమ్మం క్రాస్ రోడ్డులో గల ఈ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం మహిళలందరూ ఒకచోట చేరి సందడి చేశారు. మాతృ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ కుటుంబం కోసం నిరంతరం శ్రమించే అమ్మలందరినీ ఇలాంటి రోజున గౌరవించుకోవడం సంతోషంగా ఉందన్నారు.మాతృమూర్తులే సమాజానికి మూలమని, వారి సేవలను గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యతని ఈ సందర్భంగా కొనియాడారు.

## జాబ్ మేళా ద్వారా యువతను ప్రోత్సహిస్తున్న కీర్తి రెడ్డి కి ధన్యవాదాలు..డీసీసీ ప్రధాన కార్యదర్శి మజహర్

భువనగిరి,మే 10(ప్రజాజ్యోతి)కుంభం ఫౌండేషన్,ద్వారా పేదలకు చేయూతనిస్తు నిరుద్యో గులకు,కుంభం కీర్తి రెడ్డి కి యువత తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు డిసిసి ప్రధాన కార్యదర్శి ఎండి మజహర్ ఈ సందర్బంగా,ఆయనమాట్లాడుతూ కుంభం,ఫౌండేషన్ చైర్మన్,కుంభం కీర్తి రెడ్డి ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకునే విధంగా సేవా కార్యక్రమాలు చేస్తూ,ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్నారని అన్నారు.నేడు యువత కు ప్రముఖ కంపెనీ లలో వేలాది ఉద్యోగాలు కల్పించిన గొప్ప మనసున్న మహిళా కీర్తి రెడ్డి అని అన్నారు.



అదే విధంగా ఇటీవలే ఎంతోమందికి కంటి చూపు,లేనివారికి కంటి ఆపరేషన్లు చేసిన ఘనత కుంభం ఫౌండేషన్ చైర్మన్ కీర్తి రెడ్డి కే దక్కుతుందని ఆమె చేసిన సేవలను కొనియాడారు అలాగే భువనగిరి నియోజక వర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కూతురు తండ్రి అడుగు,జాడల్లో నడుస్తూ నిరుపేద వారికి సహాయం చేయడం చాలా సంతోష దగ్గ విషయమని అన్నారు. మున్ముందు ఇటువంటి సేవ కార్యక్రమాలు ఎన్నో కొనసాగించాలని అన్నారు.

# చౌటుప్పల్ మార్కెట్‌లో జేసీ ఆకస్మిక తనిఖీ

## 'కంటా' దోపిడీపై రైతుల గగ్గోలు

## - రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు: జేసీ హెచ్చరిక

**చౌటుప్పల్, మే 10 ( ప్రజా జ్యోతి**

చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వెంక రెడ్డి ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్రానికి చేరుకున్న ఆయన కొనుగోలు ప్రక్రియను పరిశీలించి రైతులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ధాన్యం తూకం సమయంలో నిర్వాహకులు 'కంటా' పేరుతో అదనపు డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు జేసీ దృష్టికి తీసుకెళ్లారు. అన్‌లోడింగ్ నుంచి తూకం వరకు ప్రతి దశలోనూ జాప్యం చేస్తూ రోజుల తరబడి మార్కెట్‌లోనే పడిగాపులు కాయిస్తున్నారని, దీంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోయారు. మహిళా నిర్వాహకురాల్ల వ్యవహారశైలి సరిగా లేదని, వారిని వెంటనే తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు.రైతుల ఫిర్యాదులపై స్పందించిన జేసీ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "రైతు దగ్గర అక్రమంగా ఒక్క పైసా వసూలు చేసినా ఉపేక్షించం. అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం" అని హెచ్చరించారు. మహిళా నిర్వాహకురాలిపై వెంటనే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని, తూకంలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. రైతులకు కనీస సౌకర్యాలు కల్పించి పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించాలని, లేనిపక్షంలో బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్



మొదల పావని రమేష్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఎమ్మార్వో వీరబాయి వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, గౌస్ ఖాన్, నాయకులు పబ్బు రాజు గౌడ్, సూర్వి నరసింహ గౌడ్, బోయ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు



# సామాజిక న్యాయ నిబద్ధతకు నిదర్శనం కాంగ్రెస్

## తెలంగాణ పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు

**కోదాడ టౌన్, మే 10 ( ప్రజా జ్యోతి):**

పెరిక కుల కార్పోరేషన్ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ నిబద్ధతకు నిదర్శనం అని పెరిక కుల కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కోదాడ శాసనసభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి







కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక కుల కార్పొరేషన్ ఏర్పాటు, చైర్మన్, వైస్ చైర్మన్ ల నియామకాలపై కృతజ్ఞతలు తెలుపుతూ... ఇందుకు సహకరించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కు నిదర్శనం అన్నారు. అనంతరం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేషన్ చైర్మన్ గా కీలక పాత్ర పోషించి సమాజంలో మరింత అభివృద్ధిని కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ పెరిక హాస్టల్ అధ్యక్షులు డాక్టర్ హసనబాద రాజేష్, కోదాడ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు పాయిలి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుందరి వెంకటేశ్వర్లు, , కిసాన్ మోర్చా అధ్యక్షులు బచ్చు అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిలు వెంకట్ నారాయణ, హాస్టల్ కోశాధికారి గుండు అనురాధ, కార్యదర్శి బాదేరాము, కొనకంచి ప్రభాకర్, జడ్జిగారు చిత్తలూరి సత్యనారాయణ, మహిళా సంఘం అధ్యక్షులు తిపిరిశెట్టి సుశీల, కోకాపేట నిర్మాణ కమిటీ సభ్యులు తీపిరిశెట్టి రాజు, కుల పెద్దలు నిగిడాల సీతారామయ్య, పాయలు జయరామయ్య, నిగిడాల వెంకటేశ్వర్లు, జూకిరి అంజయ్య, బాదే ఆంజనేయులు, బాదే రామలింగయ్య, పాయిలి వెంకటేశ్వర్లు, బొలిశెట్టి వెంకటేశ్వర్లు, దొంగరి రామారావు, పాయిలి రమేష్, అంకతి మల్లికార్జున్ , గన్నా అశోక్, మైలారి శెట్టి భాస్కర్, కీత వెంకన్న, అంకతి శ్రీను, బెక్కం వెంకటేశ్వర్లు, అంకతి శ్రీనివాస్, అంకతి మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ వేదికపై పోచంపల్లి కళా వైభవం

## క్యాన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో మెరవనున్న పోచంపల్లి వస్త్రాలు

**భూదాన్ పోచంపల్లి, మే 10 (ప్రజాజ్యోతి)**




ప్రపంచ ప్రఖ్యాత ప్యారిస్ నగరంలో జరగనున్న క్యాన్స్ ఫిలిం ఫెస్టివల్ ఫ్యాషన్ షోలో తెలంగాణకు చెందిన పోచంపల్లి చేనేత ఇక్కత్ వస్త్రాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైన రష్మిక ఠాగూర్ ఈ ప్రత్యేక వస్త్రాలను ప్రదర్శించనుండటం చేనేత కళాకారుల్లో ఆనందాన్ని నింపుతోంది. పోచంపల్లి ప్రొడ్యూసర్ కంపెనీకి చెందిన మాస్టర్ వీవర్ తడక రమేష్ రూపొందించిన ఇక్కత్ వస్త్రాలకు ఈ అంతర్జాతీయ వేదికపై స్పాన్సర్ అవకాశం లభించడం గర్వకారణమని ఆయన తెలిపారు. తెలంగాణ చేనేత కళాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటిచెప్పే అరుదైన అవకాశమిదని పేర్కొన్నారు. చేనేత కళాకారులు ఎంతో శ్రమతో రూపొందించిన పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలు క్యాన్స్ ఫిలిం ఫెస్టివల్ వంటి అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించబడటం ద్వారా కళాకారులకు మంచి గుర్తింపు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వీవర్ డెవలప్మెంట్ కమిషనర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ ప్రదర్శనతో పోచంపల్లి ఇక్కత్‌కు మరింత అంతర్జాతీయ గుర్తింపు లభించడంతో పాటు తెలంగాణ చేనేత కళాకారుల ప్రతిభ ప్రపంచవ్యాప్తంగా వెలుగొందుతుందని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

